జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త. కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

శుక్రవారం | 26-9-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 466 పేజీలు: 4 వెల : రూ.7



# అంబరంగా కొత్తమ్మ తల్లి సంబరం

* అమ్మవారి దర్శనానికి బారులు దీరిన భక్తులు * ఘటాలతో ఊరేగి అమ్మవారికి మొక్కుల చెల్లింపు * ముగిసిన మూడు రోజుల పండుగ





**కోటబొమ్మాళి, సెప్టెంబరు25 (వార్త):** కొత్తమ్మతల్లి జాతర శతాబ్ధి ఉత్సవాలు అంబరాన్ని తాకాయి. మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజులు పాటు జరిగిన ఈ ఉత్సావాలు చివరి రోజైన గురువారం అత్యంత వైభవంగా ముగిశాయి. గురువారం వేకువజాము నుండే భక్తులు వేలాది సంఖ్యలో క్యూలైన్లలో బారులు తీరి కొత్తమ్మతల్లిని దర్శించుకున్నారు. మహిళలు ఘటాలతో ఊరేగింపుగా ఆలయానికి వచ్చారు. కొత్తపేట జంక్షన్ నుండి కోటబొమ్మాళి వరకు రెండు కిలోమీటర్లు దారి పొడవునా భక్తులతో కిటకిటలాడింది. పగటి పూట గ్రామంలో పగటి వేషాలు, కొయ్యి డ్యాన్సులు భక్తులను అలరించాయి. రెడ్డిక వీధిలో గల కమ్మకట్టు చిన్నఅప్పలస్వామి ఇంటి నుండి అమ్మవారి జంగిడిని పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య తీసుకురాగా మహిళలు పసుపు కలశాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారి దండకం చదివి తల్లిని చల్లదనం చేశారు. మెయిన్‌రోడ్డులో పోస్టు ఆఫీస్ ఆవరణలో రైసు మిల్లర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సంతర్పణలో వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రజాపిత బ్రహ్మకూమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంకు చెందిన ఓంశాంతి వారు ఆద్యాత్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆలోచింపజేశాయి. ఈ సారి ఉత్సవాలకు ఎగ్జిబిషన్‌లో గల జ్కెంట్‌వీల్, శాంతారా, టోరాటోరా, సలంబో, బ్రేక్ డ్యాన్స్‌తో పాటు స్విమ్మింగ్, రైలు, బెలూన్ వంటివి చిన్న పిల్లలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవడంతో భక్తులు మూడు రోజులు కూడా చుట్టూ ప్రక్కల ప్రాంతాల నుండి అదిక సంఖ్యలో విచ్చేసారు. హెలీకాప్టర్ ఎక్కేందుకు స్థానికులు ఉత్సాహం చూపారు. ఆలయకమిటి సభ్యులు 40వేలు మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అయ్యో.. పాపం

* కుమార్తెకు విషమిచ్చి.. ఆపై తాను తనువు చాలించిన తండ్రి
* భార్య అక్రమ సంబంధమే కారణం

**శ్రీకాకుళం క్రైం, సెప్టెంబరు25 (వార్త):** భార్య అక్రమ సంబంధానాన్ని తట్టుకోలేక, కుమార్తెకు పురుగుల మందు తాగించి, తాను కూడా అదే మందును తాగి మృతి చెందిన ఘటన రణస్థలం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. దుప్పాడ సంతోష్ (35)కు ఇద్దరు భార్యలు. పూసపాటిరేగ మండలం చింతపల్లికి చెందిన మహిళను 15 ఏళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్ల తర్వాత రణస్థలం మండలం జీరుపాలెంకు చెందిన స్వాతితో పెళ్లి కాగా ఒక కుమార్తె కలిగింది. ఇద్దరు భార్యలతో విశాఖలో వేర్వేరు ఇళ్లల్లో నివసిస్తున్నారు. పెద్దపాడు గురుకుల పాఠశాలలో చదువుతున్న కుమార్తె హైమా(11)కి దసరా సెలవులు ఇవ్వడంతో ఇంటికి తీసుకుని రావాలని స్వాతిని శనివారం పంపించాడు. ఆమె పెద్దపాడు వచ్చి సంచాంకు చెందిన వ్యక్తితో తిరిగి ఆ రోజు రాత్రి కుమార్తెను ఇంటికి తీసుకెళ్లింది. ఉదయం వెళ్లి రాత్రి వరకు ఏం చేశావంటూ సంతోష్ ప్రశ్నించడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో మనస్తాపం చెందిన ఆయన.. భార్య, కుమార్తెను జీరుపాలెం కన్నవారింటికి దిగబెట్టాడు. తరువాత రోజు మళ్లీ కుమార్తెను తీసుకుని సంచాం వచ్చిన సంతోష్ బుధవారం మధ్యాహ్నం కుమార్తెకు పురుగుమందు తాగించి, తాను తాగాడు. కుటుంబ సభ్యులు రిమ్స్‌కు తరలించగా గురువారం చికిత్స పొందుతూ ఇద్దరూ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రణస్థలం ఎస్సై చిరంజీవి తెలిపారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో... బాలింత మృతి

* మృతదేహంతో రహదారిపై బైఠాయింపు * పోలీసులు నచ్చజెప్పడంతో శాంతించిన కుటుంబీకులు





**ఎల్ఎన్‌పేట, సెప్టెంబర్ 25 (వార్త):** మండలంలోని స్కాట్ పేట గ్రామానికి చెందిన వేములవాడ లోచన (21) అనే బాలింత వైద్యుల నిర్లక్ష్యం వలన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు గురువారం స్కాట్ పేట జంక్షన్ వద్ద ఏబీ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం టెక్కలి మండలం బన్నువాడ గ్రామానికి చెందిన వేములవాడ ఉదయ్ కుమార్‌తో మూడేళ్ల క్రితం తొగరాపు లోచనకు వివాహం జరిగింది. వీరికి మొదటి సంతానం ఒక అబ్బాయి కలుగగా, రెండో సంతానం నెలలు పూర్తి అవడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి ఈనెల 22వ తేదీన చేర్పించారు. 23వ తేదీన లోచనకు ఇంకా పురిటి నొప్పులు రాలేదని అక్కడ వైద్యులు పెద్ద ఆపరేషన్ చేయడంతో ఒక పాపకి జన్మనిచ్చింది. జన్మనిచ్చిన పాప ఆరోగ్యంగా ఉన్నప్పటికీ తల్లి లోచన పరిస్థితి విషమించడంతో అక్కడ వైద్యులు విశాఖపట్నం కెజిహెచ్ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. తల్లి లోచనకు అంబులెన్స్‌లో కేజీహెచ్‌కు తీసుకువెళ్లగా ఆమె మృతి చెందినట్టు వైద్యులు చెప్పారని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులకు ఏం తోచక మృతి చెందిన లోచనకు తమ గ్రామానికి అంబులెన్స్‌లో తీసుకువచ్చారు. ఏది ఏమైనా రిమ్స్ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వలన వైద్యం వికటించి తన మునుమరాలు మృతి చెందిందని లోచన అమ్మమ్మ ఎం.ఎండెమ్మ స్థానిక విలేకరుల వద్ద వాపోయింది. దీంతోగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతి చెందిన బాలింత లోచన డెడ్ బాడీ తో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు సుమారు మూడు గంటల సమయం వరకు స్కాట్ పేట జంక్షన్ వద్ద ఏబి రహదారిపై ఉంచి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సరుబుజ్జిలి పోలీసులు అక్కడికి చేరుకొని మృతుల కుటుంబాలు, గ్రామస్థులకు సర్దిచెప్పారు. దీంతో కుటుంబీకులు, గ్రామస్థులు అక్కడి నుంచి వెళ్లిపోయి మృతురాలికి దహన సంస్కారాలు చేశారు.

# నర్సరీయా.. వ్యవసాయ కార్యాలయమా?

* పదేళ్లుగా జోరుగా మొక్కల వ్యాపారం * ఎదురుగా ఉన్న షాపుల నుంచి అద్దె వసూళ్లు * సర్కార్ ఆఫీసు నుంచి ప్రైవేట్ షాపులకు విద్యుత్ సరఫరా * పొంతన లేని సమాధానమిస్తున్న వ్యవసాయాధికారులు * అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు * రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్న రైతులు

4లో

# బిల్లు అడిగారని.. లారీతో తొక్కి చంపాడు!

* మద్యం మత్తులో ఇద్దర్ని చంపేసిన డ్రైవర్ * జలంత్రకోట దాబా వద్ద దారుణం * డ్రైవర్‌కు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన స్థానికులు












**ఇచ్ఛాపురం, సెప్టెంబరు 25 (వార్త):** దాబాలో ఫుల్‌గా తినేసి.. బిల్లు చెల్లించకుండా లారీ ఎక్కి వెళ్లిపోతుండగా అడ్డుకున్న యజమానిని, మరో వ్యక్తిని తొక్కి చంపేసిన ఘటన కంచిలి మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. జార్కండ్‌లోని కొడర్మా ప్రాంతానికి చెందిన లారీడ్రైవర్ ఇబ్రార్ ఖాన్ పలాస వైపు వెళ్తూ.. బుధవారం రాత్రి 10 గంటల సమయంలో జలంత్రకోటలోని స్టార్ దాబా వద్ద ఆగాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్నాడు. దాబాలో భోజనం చేస్తూ కొంతమంది వ్యక్తులతో వాగ్వాదానికి దిగాడు. దీంతో దాబా యజమాని ఆయూబ్(55) లారీ డ్రైవర్‌ను వారించాడు. కొద్దిసేపటి తర్వాత 12గంటల సమ యంలో ఇబ్రార్‌ఖాన్ బిల్లు చెల్లించకుండా వెళ్లిపోతుండడంతో ఆయూబ్ అడ్డుకున్నాడు. భోజనం డబ్బులు చెల్లించాలన్నారు. వారిద్దరి మధ్య వాగ్వాదం అయింది. అయినప్పటికీ డ్రైవర్ లారీ ఎక్కి వాహనాన్ని ముందుకు పోనిస్తుండగా, లారీకి అడ్డంగా దాబా యజమాని అయూబ్ నిల్చున్నాడు. దీన్ని పట్టించుకోకుండా లారీని నడపడంతో ఆయూబ్‌పై నుంచి లారీ చక్రాలు వెళ్లిపోయాయి. దీంతో అక్కడికక్కడే ఆయూబ్ మృతి చెందాడు. ఈ ఘటన దూరం నుంచి గమనించిన మధుపురం గ్రామానికి చెందిన డొక్కరి దండాసి(65) లారీని ఆపేందుకు ప్రయత్నించాడు. లారీడ్రైవర్ అతడిపై నుంచి కూడా వాహనాన్ని తీసుకువెళ్లాడు. దీంతో దండాసికి తీవ్ర గాయమైంది. దండాసిని సోంపేట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. లారీతో పరారైన డ్రైవర్‌ను స్థానికులు బూరగాం సమీపంలో పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సోంపేట సీఐ మంగరాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని కంచిలి ఎస్ఐ పారినాయుడు తెలిపారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## ఆర్టీసీ బస్సు వేళల్లో మార్పు

**పలాస, సెప్టెంబరు 25 (వార్త):** పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి మండలంలోని బ్రాహ్మణతర్ల, కేసు పురం గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సు వేళల్లో చిన్నపాటి మార్పులు చేపట్టడం జరిగిందని పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం ఎస్ ఎస్ నాయుడు తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం నాలుగున్నర గంటలకు పలాస నుంచి వెళ్లాల్సిన బస్సు వేళల్లో మార్పులు చేపట్టడం జరిగిందని, సాయంత్రం 5.15 బస్సు వెళుతుందన్నారు. ఇటీవల పలాస తహశీల్దార్ టి కళ్యాణ చక్రవర్తికు కేశుపురం బ్రాహ్మణతర్ల గ్రామాలకు చెందిన విద్యార్థులు 4:30 నుంచి 5.15 నిమిషాలకు బస్సు నడపాలని కోరగా ఇదే విషయాన్ని పలాస ఆర్టిసి డిపో మేనేజర్ ఎం ఎస్ ఎస్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో డిపో మేనేజర్ స్పందించి ప్రతిరోజు 5.15 గంటలకు పలాస నుంచి కేసు పురంకు బస్సు బయలుదేరుతుందని ఈ విషయాన్ని విద్యార్థులు ప్రయాణికులు గమనించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## గర్భిణీ, బాలింతలు పోషకాహారం తీసుకోవాలి


**సారవకోట/జలుమూరు, సెప్టెంబరు25(వార్త):** గర్భిణీ, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సారవకోట మండలం బుడితి సెక్టార్ సూపర్వైజర్ సుజాత సూచించారు. గురువారం సారవకోట మండలం చీడిపూడి అంగన్వాడీ కేంద్రంలో 8వ జాతీయ పోషణ మహా ఉత్సవాలు నిర్వహించారు. ఆ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు చిరు దాన్యాలు తయారు చేసిన పౌష్టిక ఆహార పదార్థాలను ప్రదర్శించారు. గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణ పట్ల జాగ్రత్తలు అవసరం



**నరసన్నపేట/జలుమూరు, సెప్టెంబరు25(వార్త):** మహిళల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు పలు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని మాకివలస పీహెచ్సీ డా.శిరీష తెలిపారు. నరసన్నపేట మండలం రావులవలస వెల్నెస్ కేంద్రంలో స్వశస్థ నారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 69 మందికి పరీక్షలు నిర్వహించమన్నారు.

## పాడి పశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**పోలాకి/జలుమూరు, సెప్టెంబరు25(వార్త):** పాడి పశువుల ఆరోగ్యం పట్ల రైతులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని గ్రామ సచివాలయం పశు సంవర్ధక శాఖ సిబ్బంది రైతులకు సూచించారు. గురువారం పోలాకి మండలం మబగాంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. పాడి పశువులకు వచ్చే వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలన్నారు. పశువులకు వచ్చే వ్యాధులను గుర్తించే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమణ తదితరులు ఉన్నారు.

## రహదారి పనుల ప్రతిపాదనల పరిశీలన



**నరసన్నపేట/జలుమూరు, సెప్టెంబరు25(వార్త):** నరసన్నపేట మండలం మడపాం పంచాయితీలో రహదారి పనుల నిర్మాణానికిగాను ప్రతిపాదనలు చేసేందుకు పరిశీలించామని ఇన్చార్జి ఎంపీడీవో విజయానంద్ తెలిపారు. శుక్రవారం మండల ఇంజినీర్ బగ్గు నరసింగరావుతో కలిసి రహదారిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాలు మేరకు పనులకు ప్రతిపాదనలు చేపడుతున్నామని ఆయన తెలియజేశారు. ఇటీవల రహదారి పూర్తిగా శిథిలం అవడంతో స్థానికుల వినతి మేరకు ప్రతిపాదిస్తున్నామన్నారు.

## ఐరన్ కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలి

**జలుమూరు, సెప్టెంబరు25(వార్త):** గర్భిణీలు గర్భం దాల్చిన నాటి నుంచి ఐరన్ కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని యలమంచిలి సెక్టార్ సూపర్వైజర్ మనోహరి సూచించారు. గురువారం జలుమూరు మండలం రామదాసుపేట అంగన్వాడీ కేంద్రం పరిధిలో పోషణ మహా ఉత్సవాలు సెక్టార్ స్థాయిలో నిర్వహించారు. పోషకాహారం, ఉబకాయం నివారణ, చిరు దాన్యాలు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

# శిథిలావస్థలో డిమిరియా బ్రిడ్జి

- ఏ క్షణాన కూలిపోతుందో తెలియని పరిస్థితి
- భయాందోళనలో స్థానికులు
- ఎంఎల్ఏ శిరీషాకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు
- ఎంఎల్ఏ ఆదేశాలతో ఆగమేఘాలపై కదిలిన అధికారులు
- రూ.1.95కోట్లతో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు
- పాదచారులకు మాత్రమే బ్రిడ్జిపై అనుమతి
- ఎంఎల్ఏ శిరీషాకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



**మందస, సెప్టెంబరు 25(వార్త):** రాజుల కాలంనాటి పురాతన బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. ఏ క్షణాన కూలిపోతుందో తెలియని పరిస్థితి. సునాముది నీరు ప్రవాహం కూడా ఎక్కువగా వస్తుండడంతో బ్రిడ్జి పిల్లర్లు, ముందు భాగాల్లోని మట్టి కోరుకుపోతోంది. బ్రిడ్జి కూలిపోతే.. డిమిరియాతో పాటు కొన్ని గ్రామాలకు, రైతులకు పొలాలకు దారి లేకుండా పోతుంది. అంతేకాదు.. మండల కేంద్రమైన మందసతో సంబంధాలు తెగిపోతాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురై, పలాస ఎంఎల్ఏ గౌతు శిరీషా దృష్టికి తీసుకెళ్లారు. ఆమె ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక అధికారులు ఆగమేఘాల మీద సంఘటనా స్థలానికి చేరుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన అంచనాలు తయారు చేశారు. మందస మండలంలోని జిల్లుండ పంచాయతీ డిమిరియా గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి వంతెన బలహీనపడి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న పరిస్థితులను గమనించిన గ్రామ ప్రజలు తెలుగుదేశం నాయకులు ద్వారా పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను చెప్పిన వెంటనే సంబంధిత జిల్లా అధికారులకు ఆమె సమస్యను చెప్పగా పంచాయతీరాజ్ ఎస్ఈ కె.వీరన్నాయుడు, ఎంపీడీఓ వై.వెంకటరమణ, డీఈ గొర్లె రవిబాబు, ఏఈ యామిని, వంతెనను పరిశీలించి, బ్రిడ్జి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నట్టు గుర్తించారు. తక్షణమే తగిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. సమస్యను చెప్పిన వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకున్నందుకు శాసన సభ్యురాలు గౌతు శిరీష, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. కాగా, బ్రిడ్జి పై కేవలం పాదాచారులు మాత్రమే నడవడానికి అనుమతి ఇస్తున్నామని అధికారులు చెప్పారు. రూ.1.95కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి అంచనాలు రూపొందించామని, నివేదికలు, అంచనాలను ఎంఎల్ఏ శిరీషా దృష్టికి తీసుకువచ్చామన్నామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు భావన దుర్యోధన, తమరియా భాస్కరరావు, రట్టి లింగరాజు ముంజేటి చంద్రశేఖరరావు, కుప్పాయి గోపాలరావు, పల్లి చంద్రయ్య, సీర లోకనాథం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మండపల్లి సర్పంచ్ చెక్ పవర్ పునరుద్ధరణ

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు25(వార్త):** మండపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్ట శేషమ్మ(శశిరేఖ) చెక్ పవర్ పునరుద్ధరిస్తూ జిల్లా పంచాయతీ అధికారి కే. భారతీ సౌజన్య ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఓ ప్రభాకర్ రావు తెలిపారు. పంచాయతీకి చెందిన నల్ల అనిల్ కుమార్ నిధులు దుర్వినియోగంపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు చెక్ పవర్ రద్దు చేశారు. శేషమ్మ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు ఆదేశాలు మేరకు తిరిగి చెక్ పవర్ పునరుద్ధరించారు.




## ప్రతిరోజు ఒకగంట పరిసరాల శుభ్రత పాటించాలి

**పలాస, సెప్టెంబరు25(వార్త):** ప్రతి ఒక్కరూ రోజుకో గంట పరిసరాలు పరిశుభ్రంగా చేసుకోవాలని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు పిలుపునిచ్చారు. ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్ కార్యక్రమంలో గురువారం కమిషనర్ పాల్గొన్నారు. "స్వచ్ఛతా హి సేవ" స్వచ్ఛ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కాశీబుగ్గ బస్టాండ్ ఏరియాలో స్థానిక ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో కలిసి కమిషనర్ శ్రమ దానం చేశారు. మొగలిపాడు సచివాలయం పరిధిలో ప్రధాన కూడలి వద్ద, కాశీబుగ్గ ఓల్డ్ బస్టాండ్ ఆవరణలోనూ, అన్ని సచివాలయంల పరిధిలో గల అన్ని వార్డుల లోనూ ప్రజలు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు భాగస్వామ్యంతో శ్రమదానం సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కమిషనర్ వెల్లడించారు.

## ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకంగా పోరాడుదాం



**పలాస, సెప్టెంబరు 25(వార్త):** కామ్రేడ్ పైలా చంద్రమ్మ ఆరు దశాబ్దాలు అవిరామంగా విప్లవోద్యమంలో ప్రజల తరఫున పోరాడిందని ఆమె స్ఫూర్తితో ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా పోరాడుదామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం చంద్రమ్మ 5వ వర్థంతి సభ కాశీబుగ్గ పీకేఆర్ కళ్యాణ మండపంలో న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. సహాయ కార్యదర్శి వంకల మాధవరావ, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ వేదికపై వక్తలుగా పాల్గొని మాట్లాడారు. సభా ప్రారంభానికి ముందుగా అరుణ పతాకాన్ని తాండ్ర ప్రకాష్ ఆవిష్కరించారు. అనంతరం చంద్రమ్మ చిత్రపటానికి పూలమాలను వేసి సీనియర్ కమ్యూనిస్టు నాయకులు వంకల పాపయ్య నివాళులు అర్పించారు. ఈ సభలో చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడవులను సహజ వనరులు, బహుళజాతి సంస్థలకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగార్‌ను ప్రకటిస్తూ మతోన్మాద పాలకులు మావోయిస్టులను నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపుతున్నారన్నారు. ఇది ఎక్కడ ప్రజాస్వామ్యమని, ఇది నియంతృత్వ పాలన అని చిట్టిపాటి మండిపడ్డారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలను జరపాలని డిమాండ్ చేశారు. బహుళజాతి సంస్థలకు ఊడిగం చేయడానికి కేంద్రంలో మోదీ అమిత్ షా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. అరుణోదయ కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సభను ఉత్తేజపరిచింది. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు గొరకల బాలకృష్ణ, పిఓడబ్ల్యూజి జిల్లా నాయకులు పోతనపల్లి కుసుమ, జె.వీరాస్వామి, ఎం.వినోద్, సవళాపురపు కృష్ణవేణి, బి.ఈశ్వరమ్మ, రాపాక మాధవరావు, సార జగన్, ఎన్.నీలంరాజు, అరుణోదయ నాయకులు రామారావు, సోమేశ్వరరావు, ప్రజా కళా కారుడు కుత్తుం వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## గరుడఖండిలో స్వచ్ఛ ఉత్సవ్

గరుడఖండి పంచాయతి టిడిపి అధ్యక్షులు సాసుమాన అనిత చంద్రమౌళి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాలువలు క్లీనింగ్, జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సాసు మాన హేమ సుందర్, ఇచ్చాపురం సీతారాం, ఐ.శ్రీను, ఎస్ బాబురావు,ఎ స్ నాని, ఎం నాగరాజు, సచివాలయ సిబ్బంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## సురంగి రాజా మైదానంలో శ్రమదానం

**ఇచ్ఛాపురం,సెప్టెంబరు25(వార్త):** పురపాలక సంఘంలో "స్వచ్ఛత హీ సేవ" కార్యక్రమంలో భాగంగా కమిషనర్ రమేష్ ఆధ్వర్యంలో రాజావారి మైదానంలో "ఏక్ దిన్ - ఏక్ గంటా - ఏక్ సాథ్" అనే శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రమదానం అనంతరం రాజావారి మైదానం నుంచి బస్టాండ్ వరకు రోటరీ క్లబ్ సభ్యులు సౌజన్యంతో స్వచ్ఛత నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాల్గొన్న వారితో కమిషనర్ మానవహారం చేపట్టి, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ గారు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# పండిట్ దీన దయాళ్ జయంతి వేడుకలు

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు25(వార్త):**పండిట్ దీన దయాల్ జయంతి సందర్భంగా స్థానిక వీకేపీ ఫంక్షన్ హాల్లో అతని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా కోశాధికారి వల్లంపాటి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది.పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ హిందూ సమాజానికి, జనసంఘ్ కి చేసిన సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సాలిన ఢిల్లీ, సాడి ధర్మ, మార్కండేయ, లిమయి బెహరా, భాస్కర్ రెడ్డి,సప్ప రాము పాల్గొన్నారు.





**పలాస, సెప్టెంబరు 25 (వార్త):** దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు సంత మైదానం లో గల వాజపేయి విగ్రహం వద్ద గురువారం దీన్ దయాళ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు పాలవలస వైకుంఠరావు, పలాస నియోజక వర్గం మాజీ కన్వీనర్ రామానంద స్వామి, సీనియర్ నాయకులు కంచరాన భుజంగరావు (బుజ్జి), జిల్లా కార్యవర్గ సభ్యులు వైశ్య రాజు మోహన్ రాజు, పొందర దుద్దిస్తి పాత్రో ,జిల్లా మైనార్టీ మూర్చ అధ్యక్షులు ఘనీ , మార్కెట్ కమిటీ సభ్యులు నర్తు రామారావు, కంచరాన మహందత, కింతల పెద్ద రామన్న కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు నందూరి సత్తిబాబు, బాధకల దామోదర రావు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### 16వ వార్డులో సేవా పక్వాడ్

సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 16వ వార్డులో 12వ బూత్‌లో గురువారం పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొర్రాయి బాలకృష్ణ యాదవ్, 12వ బూత్ మహిళలు పాల్గొన్నారు.







## అథ్లెటిక్స్ పోటీలకు డొంకూరు విద్యార్థులు


**ఇచ్ఛాపురం, సెప్టెంబరు25(వార్త):**కోడి రామ్మూర్తి క్రీడా ప్రాంగణంలో ఈ నెల21 న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపికల్లో డొంకూరు పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వీరిలో టీ. వినీత (అండర్ 16 బాలికల విభాగం హై జంప్‌లో ప్రథమ స్థానం) డి. మీనా అండర్ 16 బాలికల (600 మీటర్స్ పరుగుపందంలో ద్వితీయ స్థానం), భరత్ చంద్ర అండర్ 14 బాలురు ( షార్ట్‌పుట్ విభాగంలో ద్వితీయ స్థానం, ఎస్.మాధవి (అండర్ 16 బాలికల పెంటథలోన్‌లో మొదటి స్థానం), ఎస్.రాంచరణ్ (అండర్ 16 బాలురు పెంటథలోన్ మొదటి స్థానం పొందారు. వీరు ఈ నెల 27 నుంచి 28 వరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడామైదానంలో జరిగినున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. హేమ కుమారి, విద్యా కమిటీ చైర్మన్ కే. జానకి రావు, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందనలు తెలియపరిచారు.

## విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్‌కు గాయాలు

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు25(వార్త):**హరిపురానికి చెందిన గిన్ని పురుషోత్తం అనే లైన్ మాన్ కుమారుడు. గిన్న కేశవరావు ప్రయివేటు ఎలాక్ట్రిషియన్‌గా పని చేస్తున్నారు. గురువారం సాయంత్రం విద్యుత్ పనులు నిర్వహిస్తుండగా. అకస్మాత్తుగా కరెంట్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలాన్ని స్వేచ్ఛవతి ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు చేరుకుని అతడిని హాస్పిటల్ చేర్పించి చికిత్స చేయించారు. అధ్యక్షులు రంగాల శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ చిలకలపూడి కృష్ణారావు, కోశాధికారి ధర్మ, ఇతర సభ్యులు క్షతగాత్రుడిని పరామర్శించారు.

## వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు25(వార్త):** జగన్నాథ స్వామి దేవస్థానంలో కొలువుతీరివున్న మహాలక్ష్మిదేవి సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉదయం అభిషేకం, అలంకరణ, ఉభయవేళల్లో కుంకుమార్చన, లలిత, విష్ణు సహస్రనామ పారాయణ, వేద పారాయణ, అఖండ జ్యోతి పూజలు అర్చకులు పద్మకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. గురువారం విశేషంగా 3024 చామంతి పూలతో ప్రత్యేక అర్చన జరిగింది. ఆలయ మేనేజర్ బెండి రామారావు పర్యవేక్షణలో జగన్నాథ సేవాదళం ప్రతినిధి కాళ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుతున్నాయి. గ్రామ దేవత స్వేచ్ఛవతి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కూష్మాండ అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

వీరఘట్టం, సెప్టెంబరు 25 (వార్త): కంబర పంచాయతీ పరిధి కాగితాడ గిరిజన గ్రామానికి చెందిన లింగందొర రమేష్(33) అనే వ్యక్తి బుధవారం రాత్రి గ్రామానికి సమీపంలో టేకు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్తులు పోలీసులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. రమేష్ బతుకుతెరువు కోసం తొమ్మిది నెలల కిందట అనకాపల్లిలో ఓ చికెన్ షాప్‌లో పని చేసుకుంటూ జీవనం గడిపేవాడని, సీతంపేట మండలం బర్న సీతంపేట గిరిజన గ్రామానికి చెందిన వివాహితతో పరిచయం అయ్యాడని, ఆ పరిచయాన్ని అలా కొనసాగిస్తూ వినాయక చవితి పండుగకు స్వగ్రామానికి తీసుకొచ్చాడు. అయితే ఇద్దరి మధ్య చిన్న చిన్న తగాదాలు ఏర్పడి రమేష్‌పై ఆమెకు అనుమానం రావడంతో నా మృతికి కారణం ఈవిడే అంటూ సెల్ ఫోన్ లో మెసేజ్ చేసి మృతి చెందినట్లు ఎస్సై జి కళాధర్ తెలిపారు. రమేష్‌కు తల్లిదండ్రులు సత్యం దొర, సోములమ్మ ఉన్నారు. తండ్రి సత్యం దొర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## తప్పిపోయిన చిన్నారిని క్షణాల్లో తల్లిదండ్రుల చెంతకు

### పోలీసులను అభినందించిన భక్తులు, కుటుంబీకులు

**కోటబొమ్మాళి, సెప్టెంబరు25 (వార్త):** కోటబొమ్మాళిలో జరుగుతున్న కొత్తమ్మతల్లి ఉత్సవాల సందర్భంగా విశేష భక్తజన సందోహం మధ్య గురువారం కోటబొమ్మాళి పరిసర ప్రాంతం చెందిన ఓ కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శనానికి వచ్చారు. ఈ క్రమంలో ఓ చిన్నారి తన తల్లిదండ్రుల నుండి తప్పిపోయిన ఘటన చోటు చేసుకుంది. ఈ విషయం గమనించిన ఔట్ పోస్ట్ పోలీసు సిబ్బంది అప్రమత్తంగా స్పందించి చిన్నారిని సురక్షితంగా తమ వద్ద ఉంచి, వెంటనే సమాచారం సేకరించి, పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ (మైక్) ద్వారా తల్లిదండ్రులను గుర్తించి చిన్నారిని వారి వద్దకు అప్పగించారు. పోలీసుల ఈ చర్య పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఉత్సవాల సమయంలో పోలీసులు కేవలం భద్రతకే కాకుండా మానవతా దృక్పథంతో కూడా సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఔట్ పోస్ట్ పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.



## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

### * విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు వినతిపత్రం



**వీరఘట్టం, సెప్టెంబరు 25 (వార్త):**రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళగిరిలోని సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు విన్నవించి మెమోరాండాన్ని అందజేసినట్లు ఎస్సీ ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి సత్య నారాయణ రెడ్డి అన్ను వెంకట్రావు, వ్యవస్థాపక అధ్యక్షులు, ముఖ్య సలహాదారులు పోతల దుర్గారావు, కోశాధికారి ఆవల అప్పన్న లు గురువారం విలేకరులకు తెలిపారు డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పింఛన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వము వెంటనే 12 పిఆర్సిని ప్రకటించి , ఐఆర్ ఉద్యోగుల మనోభీష్టం నకు అనుకూలంగా ఇవ్వవలసిందిగా వారు కోరారు. అలాగే బదిలీ అయినా ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి వారి స్థానంలో నూతన డిఎస్సి వారిని నియమించాలన్నారు. జీవో నెంబర్ 342 స్టడీ లీవ్‌ను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఆయా విద్యా సంవత్సరంలోనే, వారు ట్రైనింగ్ అవకాశాన్ని కల్పించి వారి పదోన్నతికి దోహదపడే విధముగా చూడాలనని వారు మెమోరండంలో కోరారు. అదేవిధంగా ఏకీకృత సర్వీసు రూల్స్ అమలకు చర్యలు గైకొనాలనీ, ప్రతి హై స్కూల్ లోనూ కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించాలని, దసరా పండుగ సందర్భంగా బకాయిలు పడిన నాలుగు డి.ఎ లను, వెంటనే ప్రకటించాలని, 11వ పి.ఆర్.సి బకాయిల అమలకు చర్యలు గైకొనాలని వారు కోరారు. పిఎఫ్, జిపిఎఫ్ , ఏపీ జిఎల్ఐ సరెండర్ లీవ్ బకాయులకు వెంటనే నిధులు మంజూరు చేయాలని, మెడికల్ లీవ్ రియంబర్స్మెంట్ బిల్లులు చెల్లించుటకు ఉత్తర్వులు మంజూరు చేయాలని విద్యాశాఖ మంత్రికి అందజేసిన మెమోరాండంలో వారు పేర్కొన్నారు.

## 4 లక్షలతో గ్రామ అభివృద్ధి పనులు

**ఇచ్ఛాపురం, సెప్టెంబరు25 (వార్త):** కరెంట్ వాడకం పెరగడంతో మునిభద్ర గ్రామంలో ట్రిప్ అయి కరెంట్ వినియోగానికి ఆటంకం కలిగేది. దీనితో సుమారు 4 లక్షలతో సర్పంచ్ ప్రతినిధి బోరుభద్ర లోహిదాస్ ట్రాన్సఫార్మర్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా లోహిదాస్ మాట్లాడుతూ ఈ ట్రాన్సఫార్మర్ వలన గ్రామానికి కొన్ని ఏళ్ల వరకు కావలసినంత విద్యుత్ సరఫరా అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి సి సెల్ అధ్యక్షులు కోట రామారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## బాలకృష్ణ వ్యాఖ్యలను ఖండించిన కృష్ణదాస్

**నరసన్నపేట/జలుమూరు, సెప్టెంబరు 25(వార్త):** తెలుగుదేశం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సేవకుడిగా, ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తిని ఉద్దేశించి అసెంబ్లీ వేదికగా బాలకృష్ణ ఉపయోగించిన భాష, సంస్కారం చూస్తే ఆయన స్థాయి ఏంటో మరోసారి ప్రజలకు అర్థమైందన్నారు. నలుగురికి ఆదర్శంగా ఉండాల్సిన ఒక సీనియర్ నటుడు, ఎమ్మెల్యే ఇంతటి నీచమైన పదజాలాన్ని ఉపయోగించడం బాధాకరమన్నారు. ఈ వ్యాఖ్యలు బాలకృష్ణ వ్యక్తిత్వ లోపాన్ని, టీడీపీ నాయకత్వం యొక్క నిరాశను, దిగజారుడుతనాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయని కృష్ణదాస్ మండిపడ్డారు. సినీ ప్రముఖులను తాడేపల్లికి పిలిచి ముఖ్యమంత్రి అవమానించారనడం కేవలం అవాస్తవమని, అసలు ఆ సమావేశంలో ఏం జరిగిందో కూడా తెలియకుండా, అక్కడ లేని విషయాలను అసెంబ్లీలో ప్రస్తావించడం సభను తప్పుదోవ పట్టించడమే అవుతుందన్నారు. బాలకృష్ణ సొంత అవగాహనతో కాకుండా, టీడీపీ అధినేత రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదివినట్లుగా ఉందని తెలిపారు. వైసీపీ అధినేత ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సినీ పరిశ్రమకు మద్దతుగానే నిలిచారన్నారు. ఇప్పటికైనా బాలకృష్ణ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ధర్మాన కృష్ణదాస్ సూచించారు.

## కొత్తమ్మ తల్లి ఉత్సవాల్లో మాజీ మంత్రి సీదిరి

**పలాస, సెప్టెంబరు 25 (వార్త):** కొత్తమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వైఎస్ఆర్సిపి నేత, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం ఆయన తన సతీమణి శ్రీదేవితో కలిసి అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి కోటబొమ్మాళి మండల శాఖ అధ్యక్షులు సంపతి రావు హేమ సుందర్ రాజు, కోటబొమ్మాళి సర్పంచ్ కాళ్ల సంజీవరావు, వైసిపి యువజన నేత బొడ్డు వెంకటరమణ, వైసిపి పలాస యువజన నేత సిద్ధార్థ త్యాడీ, కోటబొమ్మాళి రైస్ మిల్లర్స్ అసోసియేషన్స్ ప్రతినిధులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక



## నేడు శ్రీకాకుళంలో లోక్ కల్యాణ్ మేళా

**శ్రీకాకుళం, సెప్టెంబరు25 (వార్త):** వీధి వ్యాపారుల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీ.ఎం. స్వానిధి 2.0 పథకంలో భాగంగా లోక్ కల్యాణ్ మేళాను శుక్రవారం శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం రైతు బజార్ వద్దనున్న మహిళా మార్ట్‌పై బిల్డింగ్‌లో ఉదయం 10 గంటల నుంచి జరుగనుందని మున్సిపల్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు తెలిపారు. మేళా వేదికగా వీధి వ్యాపారుల కోసం పలు ముఖ్యమైన సేవలను అందించనున్నారు. మేళాలో రుణ మంజూరులు, పంపిణీ, డిజిటల్ ఎంపవర్‌మెంట్, వీధి వ్యాపారులకు శిక్షణ, సామాజిక, ఆర్థిక ప్రొఫైలింగ్, ఆరోగ్య శిబిరాలు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వీధి వ్యాపారులు పెద్ద ఎత్తున హాజరై, రుణ దరఖాస్తులు చేసుకోవ డంతో పాటు తక్షణమే రుణ మంజూరులు పొందే అవకాశం కల్పించనున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

### దివ్యాంగుల కృత్రిమ అవయవాలకు
## ఎంపిక శిబిరాలు

**మందస, సెప్టెంబరు 25(వార్త):** శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్(విజయనగరం), మదర్ చారిటబుల్ ట్రస్ట్(సొండిపూడి, మందస) ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను అందజేయడానికి ఎంపిక శిబిరాలను నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోది జన్మదిన వారోత్సవాలలో భాగంగా దివ్యాంగులు సేవా కార్యక్రమాలను బరంపురం(ఒడిషా), మందస, శ్రీకాకుళం ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామన్నారు. కాళ్ళు చేతులు కోల్పోయిన వారికి కృత్రిమ అవయావాలు, పోలియో వారి కాలిపరష్ పూర్తిగా ఉచితంగా ఇచ్చేందుకు గుర్తింపునకు ఈ శిబిరాలను ఈ నెల 27, 28, 29 తేదీల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 27న ఫ్రెండ్స్ వెల్ఫేర్ క్లబ్, బరంపురంలో ఉదయం 10గంటల నుండి 2గంటల వరకు బరంపురం శిబిరం జరుగుతుందని, విభిన్నప్రతిభావంతులు ఒడిషా చెందిన బి.వెంకటరావు(9583635370), డి.చంద్రరావు(7608856495), ఎ.లక్ష్మీనారాయణ (7008278343)లను సంప్రదించాలన్నారు. అదేవిధంగా 28న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు మందస బస్టాండ్‌లో జరుగుతుందని, బి.జె.పి. నాయకులు రౌతు చిరంజీవి (9514733132), ఆర్.లక్ష్మణ్ కుమార్(8179952797), తెలుకుల సురేష్ (8309267697), 29న సోమవారం సక్షమ్ శ్రీకాకుళం బృందము ఆధ్వర్యంలో ఉదయం 10గంటల నుండి ఆర్ట్స్ కాలేజ్ ఆవరణ శ్రీకాకుళంలో శిబిరాలు జరుగుతాయన్నారు. ఎంకె మిశ్రో(9490346899), గణపతి (9908942681), శంకర్(9704709583)లను సంప్రదించాలని, రిజిస్ట్రేషన్ వివరాలకై మదర్ చారిటబుల్ ట్రస్ట్(సొండిపూడి, మందస) ఛైర్మన్ మల్లారెడ్డి భాస్కరరావు(9989371952) సంప్రదించాలని కోరారు. దివ్యాంగుని ఆధార్ కార్డు, మూడు పాస్ ఫోటోస్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు, సదరం సర్టిఫికేట్ తప్పని సరిగా తీసుకురావాలని చెప్పారు. విభిన్న ప్రతిభావంతులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.

### అంబుగాంలో 28న
## జిల్లాస్థాయి డాన్స్ బేబి డాన్స్ పోటీలు

**మందస, సెప్టెంబరు 25(వార్త):** శ్రీదుర్గామాత నవరాత్రి పూజా మహోత్సవాలు సందర్భంగా మందస మండలంలోని ఈ నెల 28న జిల్లాస్థాయి డాన్స్ బేబి డాన్స్ పోటీలు నిర్వహిస్తున్నట్టు జై భవాని మోటర్ యూనియన్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చెప్పారు. ఈనెల 28 ఆదివారం రాత్రి 9గంటలకు ప్రారంభమవుతాయన్నారు. డాన్స్ లో పాల్గొనే ప్రతీ కళాకారులు డాన్స్ కు సంబంధించిన పాటల పెన్ డ్రైవ్ వారే తెచ్చుకోవాలని, పాటకు తగ్గ కస్ట్యూమ్స్, మేకప్ తప్పని సరిగా ఉండాలని, గ్రూపు, డ్యూయేట్, సోలో డాన్స్ లు నిర్వహించబడతాయన్నారు. ఒక పాటలో పాల్గొన్నవారి మరొక పాటలో పాల్గొనరాదని, పోటీలలో పాల్గొన్నవారికి భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నామని, ప్రవేశ రుసుము గ్రూప్ డాన్స్ రూ.200/-లు, డ్యూయేట్, సోలో డాన్స్ రూ.100లు ఉంటుందన్నారు. ఈ నెల 28 సాయంత్రం 5గంటలకు పాల్గొనే కళాకారులు ఆలయ ప్రాంగణానికి చేరుకోవాలన్నారు. తుది నిర్ణయం న్యాయ నిర్ణీతలదేనని, రిజిస్ట్రేషన్ ఈ నెల 27 లోగా చేయించుకోవాలన్నారు. ఫోన్ నెంబర్లు మజ్జి హేమరాజు 9494587826, మజ్జి భాస్కరరావు 9642331148, రెల్ల శ్రీను 8790565996 సంప్రదించాలని కోరారు. గ్రూప్ సాంగ్స్ కు ప్రథమ బహుమతి రూ.12వేలు, షీల్డ్(కొంచాడ దశరథ, సానా లింగేష్, శాంతి కిరణ్), ద్వితీయ బహుమతి రూ.6వేలు, షీల్డ్(రెల్ల జగదీష్), తృతీయ బహుమతి రూ.3వేలు, షీల్డ్(సప్ప జీవన్ రావు), డ్యూయేట్ సాంగ్స్ కు ప్రథమ బహుమతి రూ.3వేలు, షీల్డ్(కద్దాల హరిక్రిష్ణ, పుష్ప దంపతులు), సోలో సాంగ్స్ కు ప్రథమ బహుమతి రూ.3,016లు, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.2,016లు, షీల్డ్, తృతీయ బహుమతి రూ.1,016లు, షీల్డ్(చౌదరి మురళీక్రిష్ణ, సునీత దంపతులు) అందజేస్తారన్నారు. కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే

*** నగరాన్ని శుభ్రంగా ఉంచుదాం * ప్రతీ కాలువల్లో ఉన్న పూడికలను తొలగించాలి * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ * నగరంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన**

**శ్రీకాకుళం,సెప్టెంబరు 25(వార్త):** నగరాన్ని శుభ్రంగా, సుందరంగా ఉంచుకుందామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం నగరంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా చాపురం-2 సచివాలయం పరిధిలో డిసిసిబి కాలనీలో ప్రతీ వీధిని, రామగెడ్డ నుండి డిసిసిబి కాలనీలోని అంతటిని ప్రధానంగా కాలువలను ఆయన పరిశీలించారు. రామగెడ్డలో ఉన్న గుర్రపు డెక్కను తీసివేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ కాలవ వద్ద ఉన్న పూడికలను తీయించారు. పియస్ఎన్ స్కూల్ పరిధిలో ఉన్న కాలువలను, పియస్ఎన్ స్కూల్ నుండి రైతు బజార్ కూడలి, మాధవ్ మోటారు జంక్షన్, డే అండ్ నైట్ సిగ్నల్ వరకు కాలులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పలు కాలుల్లోను, కాలువలకు బయట పేరుకుపోయి ఉన్న మట్టిని ఆయన దగ్గరుండి తీయించారు. కాలువల్లో మట్టి పేరుకుపోవటంతో వర్షం పడిన సమయంలో వర్షం నీరు రోడ్డు పైకి వస్తుందన్నారు. కాలువల్లో చెత్తవేయొద్దని చెప్పారు. నగరంలో ఉన్న ప్రతీ ఒక్కరూ కాలువలను శుభ్రంగా ఉంచుదామన్నారు. నగరాన్ని ఆహ్లాదకరంగా ఉంచడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యంగా జీవించవచ్చని, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పై దృష్టి సారించాలని కోరారు. అనంతరం డే అండ్ నైట్ వద్ద నిర్మిస్తున్న పింక్ టాయిలెట్ ను ఆయన పరిశీలించి పలు సూచనలు జారీ చేశారు. ఈ పర్యటనలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, మున్సిపల్ కార్పొరేషన్ మెడికల్ ఆఫీసర్ సుధీర్, ఇతర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



### స్వచ్ఛోత్సవ్‌లో కలెక్టర్

నాగావళి నది వద్ద ఉన్న వంతెన ఇరు వైపులా ఆసుపత్రుల వేస్ట్ మెటీరియల్ వేయవద్దని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛోత్సవ్ లో భాగంగా పండిట్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని ఏక్ దిన్.. ఏక్ గంట.. ఏక్ సాథ్.. పేరుతో గురువారం డే అండ్ నైట్ నాగావళి నది వంతెన ఇరువైపులా ఉన్న చెత్త, కాలులోని పూడికలు తీసే కార్యక్రమలో ఆయన పాల్గొన్నారు. వంతెన పరిసర ప్రాంతాలలో ఆసుపత్రులకు సంబంధించి వేస్ట్ మెటీరియల్ అంతా ఇక్కడ వేస్తున్నారని, దీని వలన నది కలుషితం అవుతుందని, పర్యావరణానికి హానికలుగుతుందని అన్నారు. వంతెనకి ఇరువైపులా ఎటువంటి చెత్త, ఆసుపత్రులకు సంబంధించి వేస్ట్ మెటీరియల్ వేయకుండా నివారించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛతకు సంబందించి ఆయన మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. పరిశుభ్రత పై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలన్నారు. మనం ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉన్నపుడే ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు. అందరూ పరిశుభ్రతను పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. తీరప్రాంతంను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వంతెన గోడలకు కలెక్టర్ వైట్ వాష్ వేశారు. అనంతరం ఆయన వంతెన వద్ద మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, మున్సిపల్ హెల్త్ అధికారి డా. సుధీర్, మున్సిపల్ ఇంజనీర్ బి. శ్రీనివాసులు, అసిస్టెంట్ అర్టికల్చర్ అధికారి ప్రసాద్, మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, లైన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీయా.. వ్యవసాయ కార్యాలయమా?

*** పదేళ్లుగా జోరుగా మొక్కలు వ్యాపారం * ఎదురుగా ఉన్న షాపుల నుంచి అద్దె వసూళ్లు * సర్కార్ ఆఫీసు నుంచి ప్రైవేట్ షాపులకు విద్యుత్ సరఫరా * పొంతన లేని సమాధానమిస్తున్న వ్యవసాయాధికారులు * అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు * రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లనున్న రైతులు**

**పలాస, సెప్టెంబరు25 (వార్త):** పలాసలోని మండల వ్యవసాయ కార్యాలయంలో నర్సరీ నడుస్తుండడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నర్సరీని నడుపుతున్న వ్యక్తి నుంచి మండల వ్యవసాయాధికారులకు మామూళ్లు అందుతుండడంతో వారు సైతం సైలెంట్ అవుతున్నారన్న రైతులే విమర్శిస్తున్నారు. కొందరు రైతులైతే ఇది వ్యవసాయ కార్యాలయం అని మాకు తెలియదని, నర్సరీ అనుకుంటున్నామని బహిరంగంగా చెబుతున్నారు. తాము మొక్కలు కొనుగోలుకు ఇక్కడికి వస్తున్నామని పేర్కొంటున్నారు. మార్కెట్ మధ్యలో ఉన్న వ్యవసాయ కార్యాలయం చుట్టూ ఓ వ్యక్తి నర్సరీని ఏర్పాటు చేసుకుని మొక్కలు విక్రయించుకుంటున్నాడు. సర్కార్ ఆఫీసు నుంచి ప్రైవేట్ వాళ్లకు ఇక్కడ నుంచి విద్యుత్ సరఫరా చేస్తున్నారని కొందరు చెప్పుకుంటున్నారు. ఈవిషయంపై వ్యవసాయ శాఖ ఏవో పోలారావును వివరణ కోరగా తనకేం తెలియదని, పై అధికారిని అడగాలని పొంతనలేని సమాధానం చెప్పారు. దీనిపై వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావును వివరణ కోరగా నేను వచ్చి మూడు నెలలు అయిందని, ఇంతవరకు వ్యవసాయ అధికారి కార్యాలయము తనిఖీ చేయలేదని తెలిపారు. మూడు మాసాలైనా సరే వ్యవసాయ అధికారి కార్యాలయం తనిఖీ చేయలేదంటే ఏడిగా ఆయన ఏం చేస్తున్నారో అని రైతులు ముక్కున వేలేసుకుంటున్నారు. వ్యవసాయ కార్యాలయంలో నర్సరీ నిర్వహణపై ఆ శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే శిరీష దృష్టికి తీసుకువెళ్లనున్నామని పలువురు రైతులు చెబుతున్నారు.



### ప్రమాదకరంగా
## గిరిజన రహదారులు

*** ప్రయాణించాలంటే భీతిల్లితున్న గిరిజనులు * పట్టించుకోని ఐటీడీఏ అధికారులు * సుమారు 45 గ్రామాల గిరిజనులకు తీవ్ర ఇబ్బంది**



**మందస, సెప్టెంబరు 25(వార్త):** గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామంటున్న అధికారులు, పాలకులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో గిరిపుత్రుల కష్టాలు చూస్తే అవగతమవుతోంది. కాకిలెక్కలతో కాలం నెట్టుకొస్తున్న ఐటీడీఏ అధికారులు గిరిజనులకు కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోతున్నారని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ కూడా అధికారులు స్పందించడంలేదు. ప్రాణాలకు ప్రమాదం వాటిల్లితే మొసలి కన్నీరు కార్చే అధికార యంత్రాంగం ముందుగానే మేల్కొంటే గిరిజనులకు న్యాయం కలుగుతుందని వారు పేర్కొంటున్నారు. వివరాలిల్లోకి వెళ్తే.. మందస మండలంలోని పలు గిరిజన పంచాయతీలున్నాయి. వీటిలో ప్రధానంగా కిల్లోయి, బంజిరియువరాజపురం మీదుగా కుడుమాసాయి తదితర గిరిజన గ్రామాలను కలిపే రహదారి అధ్వాన్నంగా మారింది. గతంలో వేసిన తారురోడ్డు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని గిరిజనులు ఆరోపించగా.. ఎవరూ పట్టించుకోలేదు. బహుశః ఆ ఆరోపణలు ఇప్పుడు నిజమై చూపిస్తున్నట్టుంది. రోడ్డు నిర్మాణ కాలపరిమితి దాటకుండానే అధ్వాన్నంగా మారింది. కొన్ని చోట్ల నామారూపాల్లేకుండా తారురోడ్డు మారిపోయింది. రోడ్డుకు ఆనించి, గోతులు ఏర్పడ్డాయి. బంజిరియువరాజపురం కల్వర్టు శిథిలాస్థకు చేరుకోగా, రోడ్డు పాడై కనీసం ద్విచక్రవాహనం కూడా తప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే చిన్న, చిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. వర్షం పడుతుంటే చాలు రెండు, మూడు రోజుల పాటు నీరు రోడ్డుపై నిలువ ఉంటుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో మహేంద్రగిరులపై గల గిరిజన గ్రామాలు, పంచ పాండవుల ఆలయాలు దర్శించుకోవడానికి కూడా రహదారి ఉంది. ఒడిశా ప్రభుత్వం మహేంద్ర గిరులకు సంబంధించిన రహదారులు ఎంతో చక్కగా నిర్మిస్తోంది. ఇప్పటి ఆంధ్రప్రదేశ్ నుంచి కొన్ని రహదారులను సర్వాంగ సుందరంగా నిర్మించి, మహేంద్రగిరులపైకి వెళ్లడానికి ఏర్పాట్లు పూర్తి చేసింది. కనీసం సరిహద్దు ప్రాంతాల రహదారులను అభివృద్ధి చేయలేని దుస్థితిలో ఐటీడీఏ అధికారులు ఉన్నారని గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా గిరిజనుల సమస్యలను తెలుసుకుని, రహదారులను బాగు చేయాలని గిరిజన నాయకులు కోరుతున్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546